నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-జన్నారం





ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు మృతి చెందిన సంఘటన జన్నారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాజవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో నివాసం ఉంటున్న పూదరి నాగేష్(40) తన స్వగ్రామమైన చింతగూడ వెళ్లి జన్నారంకు వస్తున్న క్రమంలో శనివారం అర్ధ రాత్రి పైడిపెల్లి హనుమాన్ ఆలయం సమీపంలో రోడ్డుపై బైక్ అదుపు తప్పడంతో తలకు తీవ్ర గాయలై అక్కడికక్కడే మృతి చెందారు. అతను ఈ మధ్యకాలంలోనే ఇతర దేశాలకు వెళ్లి వచ్చాడని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. నాగేష్‌కు భార్య లత, ఒక కూతురు, ఒక కుమారుడున్నాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఉత్తమ తహసీల్దార్‌గా జోత్స్న

నవతెలంగాణ-తాండూర్



రెవెన్యూ శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించినందుకు గాను బెల్లంపల్లి తహసీల్దార్ జోత్స్న ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికయ్యారు. ఆదివారం మంచిర్యాల్ పట్టణ కేంద్రంలోని పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ భూవివాదాల పరిష్కారం, ఓటర్ నమోదు, పౌర హక్కుల పరిరక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకుగాను ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపిక చేశారు.

పథకాలకు శ్రీకారం.. లబ్దిదారుల్లో ఆనందం

- నాలుగు పథకాలు లాంఛనంగా ప్రారంభం
- ఎంపికైన వారికి మంజూరుపత్రాలు పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలుకు అధికారులు శ్రీకారం చుట్టారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వీటిని ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ వంటి పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. ఆయా పథకాలకు ఎంపికైన లబ్దిదారులకు మంజూరుపత్రాలను అందించారు. దీంతో అనేక ఏండ్ల నుంచి వీటి కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది.

మంజూరుపత్రాలు పంపిణీ

ప్రభుత్వం ఆరుగ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేస్తుండగా.. తాజాగా మరో నాలుగు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టింది. కుల గణన సర్వేలో లబ్దిదారుల గుర్తింపుతో పాటు గ్రామ సభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశారు. ఆయా జిల్లాల వారీగా రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతుభరోసా వంటి పథకాలకు ఎంపిక చేసిన వారికి మంజూరుపత్రాలను అందించారు. తొలుత వీటిని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసి వీటి పంపిణీకి అంకురార్పణ చేశారు. ఆయా గ్రామాల్లో అర్హులైన లబ్దిదారులందరికీ ఈ పథకాలకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను అందించారు. ఆయా జిల్లా కలెక్టర్లు ఒకటి, రెండు గ్రామాల్లో పాల్గొనగా.. మిగితా గ్రామాల్లో ప్రత్యేక ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, వ్యవసాయశాఖ, గృహనిర్మాణశాఖ తదితరశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మిగితా గ్రామాల్లోనూ లబ్ధిదారులను ఎంపిక చేసిన అధికారులు వారికి సైతం ఒకటి, రెండు రోజుల్లో ప్రొసిడింగ్ కాపీలను అందించేందుకు కార్యాచరణ రూపొందించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..!

- ఉమ్మడి జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్లు
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..ఆకట్టుకున్న శకటాలు
- ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



మంచిర్యాలలో..

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఊరూ-వాడ త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. రాజకీయ పార్టీలు, ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జెండా పండగను నిర్వహించారు. జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఇక జిల్లా కేంద్రాల్లో అధికారికంగా జరిగిన ఈ వేడుకలు వైభవంగా సాగాయి. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ అభిలాష అభినవ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మువ్వన్నెల జెండా ఎగురవేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయా జిల్లా కేంద్రాల్లో పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశభక్తి గేయాలపై విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ప్రభుత్వశాఖల ద్వారా అమలవుతున్న పథకాలను వివరిస్తూ నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం ఉత్తమంగా విధులు నిర్వహించిన పలువురు అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్లు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో...



నిర్మల్‌లో..



ఆసిఫాబాద్‌లో..

ఉత్తమ సేవకులకు ప్రశంసా పత్రాలు

నవతెలంగాణ-మంచిర్యాల

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ హేమను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు అభినందించారు. ఆదివారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మంచిర్యాల జిల్లాలో మహిళల రక్షణే ధ్యేయంగా పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఫిర్యాదు చేసిన మహిళలు, విద్యార్థినులకు అండగా నిలిచి మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డు కట్ట పడేలా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ హేమకు సీపీ ప్రశంస పత్రం అందజేశారు.

లక్షెట్టిపేట : ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎం.దేవేందర్‌రావు ఉత్తమ ఉద్యోగిగా ఆదివారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఎంపీడీఓ సరోజ, ఎంపీఓ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఆయనను అభినందించారు.



మంచిర్యాల షీటీమ్ ఎస్ఐ..



లక్షెట్టిపేటలో..

రాష్ట్రస్థాయికి ఎంపిక

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సొసైటీ వారు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నుంచి ఉత్తమ ప్రిన్సిపల్‌గా కె రమా కళ్యాణి, ఉత్తమ ఉపన్యాసకులుగా వైస్ ప్రిన్సిపాల్ కే. మహేశ్వరరావు(తెలుగు) అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిరువురినీ జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీలత, ఇతర ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్, అభినందించారు.



జైపూర్‌లో..



జన్నారం ఎంపీడీఓ..

ఎంపీడీఓకు ఉత్తమ సేవా పురస్కారం

జన్నారం : మండల ఎంపీడీఓ శశికళకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. గణతంత్ర వేడుకల సందర్భంగా ఆదివారం మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీఓకు కలెక్టర్ కుమార్ దీపక్ అవార్డును అందజేశారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామాలలో చేసిన సర్వేలు, తదితర వాటిని సకాలంలో పూర్తి చేసినందుకు ఆమెకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది.

జైపూర్ : భీమారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మల్లన్న ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించినందుకు గాను మల్లన్నకు అవార్డు దక్కింది.

భారత రాజ్యాంగం ఇతర దేశాలకు ఆదర్శం

- ఎస్టీపీపీ ఇన్‌చార్జి ఈడీ జీఎం(ఈఅండ్ఎం) శ్రీనివాసులు

నవతెలంగాణ-జైపూర్



భారత రాజ్యాంగం ఇతర దేశాలకు ఆదర్శంగా నిల్చిందని జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఇంచార్జీ ఈడీ, జీఎం (ఈఅండ్ఎం) శ్రీనివాసులు అన్నారు. ఎస్టీపీపీ అధికారులు, ఉద్యోగులతో కలిసి ఆదివారం ప్లాంట్ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి ప్లాంట్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం అంటే ఒక దేశపు రాజ్యాంగం అమలు ప్రారంభమైన రోజుగా ప్రకటించుకుని జరుపుకునే జాతీయ పండుగగా అభివర్ణించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం భారతదేశానికి దిక్సూచి అని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో యూనిట్-2 క్యాపిటల్ ఓవర్ హాలింగ్ (సీఓహెచ్)ను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ప్లాంట్ లోడ్ ఫాకర్ (పీఎల్ఎఫ్) 72.27 శాతం నమోదైందని అన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా విజిలెన్స్ అవగాహణ వారోత్సవాల సంధర్బంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన ప్రాజెక్టు ఆఫీసర్

ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన వారిని ఇందారం-1ఏ గని, ఓపన్‌కాస్ట్ గని ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. 76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గని అధికారులు, ఉద్యోగులతో కలిసి ఆదివారం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ రవి కుమార్, మేనేజర్ ఆపరేషన్స్ నాగన్న, సీఎంఓఐ వైస్ ప్రసిడెంట్ మహేష్, పిట్ కార్యదర్శులు నవీన్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



క్షుద్ర పూజల పేరుతో రూ. రెండు లక్షలు స్వాహా





నవతెలంగాణ-నస్పూర్

క్షుద్ర పూజల పేరుతో రూ. 2 స్వాహ చేసిన సంఘటన నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. క్షుద్ర పూజలు చేసి కోట్లలో డబ్బులు సంపాదిస్తామని మాయమాటలు చెప్పి మంచిర్యాలకు చెందిన మాదంశెట్టి ప్రభంజన్‌తో రంజిత్, బాలకృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు క్షుద్ర పూజలు చేస్తే డబ్బులు సులభంగా సంపాదించుకోవచ్చని మహారాష్ట్రకు చెందిన పూజారి తెలుసని, అతనికి దైవశక్తులు ఉన్నాయని అతను దైవాన్ని ఆవాహన చేసుకుని డబ్బుల వర్షం కురిపిస్తాడని నమ్మబికాడు. శుక్రవారం రాత్రి హౌసింగ్ బోర్డ్ కాలనీలో క్షుద్ర పూజలు మొదలు పెట్టారు. పూజ మధ్యలో ప్రభంజన్‌కు పూజలపై నమ్మకం కుదరకపోవడంతో తన డబ్బులు తనకు ఇవ్వమని అడగగా చంపుతామని బెదిరించడంతో డబ్బులు వదిలేసి వచ్చాడు. ఈ విషయంలో ఆరు గురిపై కేసు నమోదు చేయగా శీతల్ దత్తాత్రేయ, దెబ్బటి కిషన్, ఐతే సత్యనారాయణ, ఎరిసి ప్రశాంత్‌లను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామని, మరో ముగ్గురు నిందితులు దంతెల ప్రభాకర్, రంజిత్, బాలకృష్ణ పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికి పునరంకితమవుదాం

- సంక్షేమ పథకాలతో అనేక మందికి లబ్ది
- రుణమాఫీతో 62,016మంది రైతులకు ప్రయోజనం
- అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- గణతంత్ర వేడుకల్లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి పునరంకితమవుదామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా జిల్లాలో అర్హులైన అందరికీ లబ్ధి చేకూరుతుందని వివరించారు. నాలుగు విడతల్లో జరిగిన రుణమాఫీతో జిల్లాలో 62,016మంది రైతులకు రూ.685.42కోట్లు జమ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే వివిధ పథకాలు అమలు చేస్తోందని..కొత్తగా అమల్లోకి వచ్చిన నాలుగు పథకాలతో పేదలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఆదిలాబాద్, బోథ్ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, అదనపు కలెక్టర్ అభిగ్యాన్ మాలవీయ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆవిర్భవించి 76వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు శ్రీకారం చుట్టిందని వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మీ గృహజ్యోతి, యువ వికాసం, చేయూత, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు.

ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు స్వీకరించి గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశామని వివరించారు. జిల్లాలో 18,741 రేషన్‌కార్డు లబ్దిదారుల జాబితాను పరిశీలించి అర్హులను ఎంపిక చేసినట్లు చెప్పారు



మహాలక్ష్మీ పథకంలో రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను 98,660మందికి అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి 3500చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేయనున్నట్లు తెలిపారు. ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు అందజేస్తుందని 24,438మంది అర్హులను గుర్తించినట్లు





తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని 38.77లక్షల మంది వినియోగించుకున్నారని, 98,489మందికి 200యూనిట్ల ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. చనాక-కోర్ట బ్యారేజీ భూసేకరణ కోసం రూ.134కోట్లు కేటాయించిందని రూ.71.96కోట్లకు అనుమతులు మంజూరయ్యాయని వివరించారు. వచ్చే ఖరీఫ్ నాటికి 27,800 ఎకరాలకు సాగునీరందిస్తామని చెప్పారు. రోడ్డు వసతి లేని గ్రామాల కోసం నిధులు మంజూరుచేసిందని వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలను ప్రభుత్వం రూ.34.89కోట్లతో మరమ్మతు పనులు చేపట్టిందని తెలిపారు. ఈ నెల 28 నుంచి ప్రారంభమయ్యే కేస్లాపూర్ నాగోబా జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రత పరిరక్షణ, ఆర్థిక నేరాల నియంత్రణలో పోలీసుశాఖ నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తోందని పేర్కొన్నారు.

విద్యార్థులకు పెన్నులు అందజేత

నవతెలంగాణ-సారంగాపూర్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని స్వర్ణ గ్రామంలో అడెల్లి మహా పోచమ్మ ఆయల మాజీ చైర్మెన్ ఉట్ల రాజేశ్వర్ విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలను శ్రద్ధగా విని, మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, ఉపాధ్యాయులు వీడీసీ అధ్యక్షులు కట్ట రవీందర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా సహకారం

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

నిర్మల్ మండలంలోని మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారి సౌజన్యంతో రూ.12వేలు విలువ గల వాటర్ ప్యూరిఫైర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సంజీవ్‌గౌడ్, ఉపాధ్యాయులు ఎస్పీ నాగరాజు, గిరీష్ కుమార్, వీడీసీ సభ్యులు, గోల్డ్ అప్రైజర్ కోటగిరి శ్రీధర్, సూర్యనారాయణ, రాజు, వినోద్ బ్యాంక్ ఆఫ్ బరోడా నిర్మల్ శాఖ తరపున పాల్గొన్నారు. దీనితో సదరు పాఠశాల ఉపాధ్యాయులు బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.



అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

- ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను పటిష్టంగా, అంకితభావంతో, పారదర్శకతతో అమలు చేయాలని, జిల్లా అభివృద్ధికి సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్‌కు పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం ఎస్పీ డా.జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్‌తో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రక్రియలో భాగంగా జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు కింద లబ్ధిదారులకు సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మొదటి విడతలో నియోజకవర్గానికి-3,500 ఇండ్ల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. ఇండ్లు లేని నిరుపేద లబ్ధిదారులకు రూ.5లక్షలు పూర్తి సబ్సిడీతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ. 12వేలు ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. జిల్లాలో 27,417 మంది భూమిలేని నిరుపేదలను అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. రైతు భరోసా పథకం కింద జిల్లాలోని 72,500 మంది రైతు కుటుంబాలకు రూ. 585 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.రెండు కోట్ల 88 లక్షల 7613 మంది ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ప్రభుత్వం ఐదు లక్షల పరిమితిని రూ. 10 లక్షలు పెంచిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1,14,173 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు రూ.9 కోట్ల 89 లక్షల సబ్సిడీని అందించడం జరిగిందన్నారు. గృహ జ్యోతి పథకం కింద జిల్లాలో ఒక లక్ష 23 వేల 56 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు చేకూరుతుందని అన్నారు. జిల్లాలోని 28,426 తెల్ల రేషన్ కార్డు దారులకు, ప్రతినెల 4,051 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 52,264 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాములను అందించడం, అలాగే పోషక విలువలతో కూడిన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో....

వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో ఐదు కోట్ల 42 లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో రూ. 96 కోట్ల పెట్టుబడులతో 46 పరిశ్రమలను స్థాపించి 456 మందికి ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 555 చెరువులలో రెండు కోట్ల 9 లక్షల చేప పిల్లలు 100 శాతం సబ్సిడీపై విడుదల చేయడం జరిగిందన్నారు. మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 926 అంగన్‌వాడీ కేంద్రాల్లో 6,75,894 మంది పిల్లలకు ప్రాథమిక విద్య, వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణీ బాలింతకులకు ఆరోగ్య పరీక్షలు, పోషణ ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో భాగంగా 2,685 మంది లబ్ధిదారులకు రూ.26 కోట్ల 88 లక్షల 11 వేల 460కి పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిర్మల్ పట్టణ ఔన్నత్యాన్ని, చరిత్రను ప్రతిబింబించేలా జనవరి ఐదు నుండి నాలుగు రోజులపాటు నిర్మల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో నిరంతరం శాంతి భద్రతలు కాపాడడానికి పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని, వారికి అభినందనలు తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. అలాగే పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. అంతకుముందు జిల్లా ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగులకు సమాజ సేవకులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. వివిధ పాఠశాలలోని విద్యార్థులు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అంతకుముందు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉట్నూర్ : భారతదేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా అన్నారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయంతో పాటు ప్రతి కార్యాలయం, పాఠశాల, కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయా జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నాడు అమలులో వచ్చిందన్నారు. దేశ ప్రజలు నేడు స్వేచ్ఛ వాయువులను నిల్చుకుంటున్నారంటే, దానికి భారత రాజ్యాంగమే ముఖ్య కారణమని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించారన్నారు. మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు గొప్ప దేశంగా అవతరించిందన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయులు చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా మాట్లాడుతూ ఐటీడీఏ తరుపున అన్ని విధాలుగా ప్రతి ఒక్కరికీ సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. గిరిజన ఆశ్రమలతో పాటు గిరిజన, ఆదివాసీ ప్రజలకు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారు. పాఠశాల విద్యార్థులు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అధికారులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ జాదవ్ వసంతరావు, పీవీటీజీ ఏపీఓ మెస్రం మనోహర్, ఈశ్వరి బాయి, డాక్టర్ మనోహర్, సీడీపీఓ, సందీప్, అధికారులు, విద్యార్థులు, సిబ్బందిలు పాల్గొన్నారు.



జైనథ్ : మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నాయకులు, అధికారులు కలిసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ అల్లూరి అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దేవన్న, ఎంపీడీఓ గజానన్, తహసీల్దార్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కడెం : మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుజాతారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అరుణ, ఆయా ప్రధాన కూడళ్ల వద్ద ఆయా పార్టీల నాయకులు, అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

నిర్మల్‌టౌన్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం లయన్స్ భవన్‌లో జాతీయ జెండాను లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.చంద్ర మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మేకల శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి లక్ష్మినారాయణగౌడ్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కుంట గంగాధర్‌గౌడ్, ఎస్.వెంకట రమణారెడ్డి, నవీద్ అహ్మద్ నురాని, టి.సాయి, బాపూరెడ్డి, నేరెళ్ల హన్మంతు, ఎంవీ.రమణ, ఆకుల సుదర్శన్, ఏ. నరేష్, ఎం.రవి కుమార్‌రెడ్డి, పరమేశ్వర్, పురుషోత్తంరెడ్డి, పుప్పాల రాజేశ్వర్, కట్టా శ్రీనివాస్, గబ్బర్ సింగ్, మురళీధర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : పట్టణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఉత్సవాలతో ఆయా సంఘాల భవనాల్లో సందడి వాతావరణం కనిపించింది. ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహాత్ముడితో పాటు రాజ్యాంగ నిర్మాత చిత్రపటాలకు పూజలు నిర్వహించిన అనంతరం సీనియర్ జర్నలిస్ట్ మహేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా పాత్రికేయులంతా సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ కన్వీనర్ రాజేశ్, జర్నలిస్టులు పాల్గొన్నారు. మరో పక్క ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన వేడుకల్లో కన్వీనర్ ఏరా సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించి, దేశభక్తి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా ప్రతినిధులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఆర్కిటెక్స్, ఇంజనీర్ ఆధ్వర్యంలో..

ఇదిలా ఉంటే ఆర్కిటెక్స్, ఇంజనీర్ అండ్ ఎల్ పీఎస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అధ్యక్షుడు అన్నదానం జగదీశ్వర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రబ్, కోశాధికారి మాటేటి రాజు, ఉపాధ్యక్షుడు బేర శ్రీనివాస్, సాబిర్ అలీ, కొత్తవార్ సంతోష్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అధ్యక్షుడు బావునే నగేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి సామూహిక జనగణ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో సంతోష్, అన్వర్, శంకర్ ఉన్నారు.

వివిధ పాఠశాలల్లో...

పట్టణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఉదయం వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని నింపేలా చేపట్టిన ప్రభాతభేరి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల చిన్నారులు ఉదయం మువ్వన్నెల పతాకాలను చేతబట్టి నిర్వహించిన ర్యాలీలు జాతీయ భావాన్ని చాటాయి.

సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో...

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో చేపట్టిన కవాతు వేడుకలకు ప్రత్యేకతగా నిలిచింది. స్థానిక అశోక బుద్ధ విహార్ వద్ద ప్రారంభమైన వీరి కవాతు పలు ప్రధాన కూడళ్ల గుండా అంబేద్కర్ కూడలి వరకు సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అంబేద్కర్ భారీ చిత్రపటాన్ని ఉంచి జాతీయ పతాకంతో పాటు పంచశీల జెండాను చేతబట్టిన సైనిక్ దళ్ సైనికులు దారి పొడువునా అంబేద్కర్‌ను కీర్తించారు.కార్యక్రమంలో దక్షిణ భారత సంఘటక్ దీపక్ వాఘ్మరే, తెలంగాణ సంఘటక్ రవి చంద్ర జాబాడే, విశ్వభూషన్, రమాకాంత్ కాంబ్లే, హర్షవర్ధన్ వాఘ్మారే, నారాయణ దుర్గే పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ మహేందర్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మొహమ్మద్ సొద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ భీమ్‌రావు, ప్రాథమిక సహకార సంఘంలో చైర్మెన్ మేకల వెంకన్నతో పాటు గ్రామపంచాయతీలలో ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, కళాశాలల్లో, పాఠశాలల్లో, పలు పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళుర్పించారు. అంతేకాకుండా మండల కేంద్రంలోని కురుక్షేత్ర స్కూల్, శ్రీ సరస్వతీ శిశు మందిర్, శ్రీ వెంకటేశ్వర పాఠశాల విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, అధికారులు, నాయకులు జల్కె పాండురంగ్, డుబ్బుల చంద్ర శేఖర్, చిల్కూరి భూమన్న పాల్గొన్నారు.





ఉద్యోగులకు సన్మానం



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

తమ పదవీకాలం ముగుస్తున్న సందర్భంలో నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కౌన్సిలర్లను, మున్సిపల్ సిబ్బందిని, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ఘనంగా సన్మానించారు. అలాగే మెమోంటోలను అందజేశారు. పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు ఉద్యోగులు సాయశక్తుల కృషి చేసి, సహకరించినందుకు మున్సిపల్ చైర్మెన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

దీక్షను విరమింపజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

సోన్ మండలంలో కడ్తాల్ గ్రామస్తులు జాతీయ రహదారి విస్తరణలో తమ గ్రామానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని గత కొన్ని రోజులుగా నిరవధిక దీక్ష చేపట్టారు. కలెక్టర్, ఎమ్మెల్యే అధ్యక్షతన గ్రామస్తులతో సమావేశం నిర్వహించి, ఏలాంటి అన్యాయం జరగకుండా అధికారులతో సమీక్షించి, నెల రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో నిరవధిక దీక్ష చేపట్టిన వారికి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి శనివారం రాత్రి దీక్ష స్థలానికి చేరుకుని నిమ్మరసం ఇచ్చి గ్రామస్తులతో దీక్ష విరమింప చేయించారు.

పార్లమెంటులో కనీస మద్దతు ధరల చట్టం చేయాలి



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

కనీస మద్దతు ధరల చట్టం పార్లమెంటులో చేయాలని, దేశవ్యాప్త రైతాంగ అప్పులను మాఫీ చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.రాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 13 నెలల సుదీర్ఘ రైతు ఉద్యమ విరమణ సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన లిఖితపూర్వక హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరల చట్టం చేయకుండా దేశవ్యాప్త రైతాంగాన్ని మోసం చేస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకే వంత పాడుతూ వ్యవసాయ రంగ వ్యాపారాన్ని, వారి చేతుల్లో పెట్టడానికే ముగ్గు చూపుతున్నదని, పాలకులు ప్రజల వైపా, కార్పొరేట్ శక్తుల వైపా తేల్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఉపాలి, టీయూసీఐ జిల్లా కార్యదర్శి రామ్‌లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కె .లక్ష్మీ, గంగన్న, లింగన్న, ఆనంద్‌రావు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గంగాధర్, కళావతి పాల్గొన్నారు.

కన్నతల్లిని హత్య చేసిన కొడుకు

నవతెలంగాణ-ముథోల్

మద్యానికి డబ్బులివ్వలేదని కన్నతల్లిని కొడుకు హత్య చేసిన సంఘటన మండలంలోని ఆష్ట గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన నిమ్మ చిన్న గజ్జన్న అనే వ్యక్తి తాగుడికి బానిసై శనివారం రాత్రి అతని తల్లి అయిన నిమ్మ హిరాబాయి(70) మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాలని అడిగాడు. దీంతో తల్లి డబ్బులు ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో కొడుకు గజ్జన్న కన్న తల్లిని కర్రతో బాది, కొడవలితో దాడి చేశాడు. దీంతో హిరాబాయి అక్కడిక్కడే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ముథోల్ సీఐ మల్లేష్, ఎస్సై సంజీవ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతురాలి పెద్ద కొడుకు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడి భార్య గతంలో చనిపోయింది. నిందితుడు జైలుకు పోవడంతో అతని 9సంవత్సరాల కూతురు, 14 సంవత్సరాల కొడుకు అనాథలుగా మారారు. మృతురాలిది పేద కుటుంబం కావాడంతో గ్రామస్తులు అంత్యక్రియలకు తోచిన సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, ఆస్పత్రి కార్యాలయ సూపరింటెండెంట్ నవీన్, డాక్టర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రక్తదానంపై అవగాహన

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



నిర్మల్ చిన్న పిల్లల వైద్య నిపుణుల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, అవయవదాన అవగాహన సదస్సును ఆదివారం స్థానిక కావేరి బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 25 మంది యువకులు, డాక్టర్లు రక్తదానం చేశారు. వారికి నిర్మల్ ఐఏపీ తరపున ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఐఏపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు డా.చక్రాధారి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్త దానం, అవయువ దానం గొప్పదని అన్నారు. ఇంకో మనిషికి ప్రాణదాతగా నిలవడం కన్నా విలువైనది ఏమీ లేదని అన్నారు. మన దేశంలో సంవత్సరానికి 10 లక్షల అవయవాలు అవసరమైతే కేవలం 3500 అవయవ మార్పిడి ఆపరేషన్స్ అవుతున్నాయని అన్నారు. రోజుకు 15 మంది అవయవాలు దొరకక చనిపోతున్నారని అన్నారు. మనిషి బ్రతికి ఉండగానే మూత్ర పిండం, చర్మం, కాలేయం, కొంచెం ఊపిరితిత్తి లాంటివి మన దేశ చట్టాలకు లోబడి చేయవచ్చని అలాగే మనిషి చనిపోయిన తర్వాత కార్నియా (కండ్లు), గుండె, ఊపిరి తిత్తులు, మూత్ర పిండాలు, ఎముకలు,పేగులు, చర్మం, కాలేయం లాంటివి చట్టాలకు అనుగుణంగా దానం చేయడానికి తమ సంసిద్ధతను తెలియజేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.గడపాలె రమేష్, డా.వేణుగోపాల కృష్ణ, డా.నరేందర్‌రెడ్డి, డా.వంశీకృష్ణరెడ్డి, డా.కె.గౌతం, డా.వెంకట రమణ, డా.తుమ్మల దేవరావు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం వర్తింపు

నవతెలంగాణ-తాంసి

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకం వర్తింపజేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం హస్నాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలో అమలులో భాగంగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా అమలు చేసే నాలుగు పథకాలకు అర్హులైన కుటుంబాలకు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా హస్నాపూర్ గ్రామానికి విచ్చేసి, అర్హులకు అర్హత పత్రాలను తహసీల్దార్, ఎంపీడీఓతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో 17 గ్రామాలలో ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి 100శాతం ఈ పథకాన్ని ఈ గ్రామంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. 36 మంది భూమిలేని వ్యవసాయ కూలీలకు 94 మంది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులను గుర్తించడం, రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి, వారికి అర్హత పత్రాలను అందించామన్నారు. ఫిబ్రవరి నెల నుంచి రేషన్ కార్డు పొందిన ప్రతి ఒక్కరికి బియ్యం అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి



ఐదు లక్షల నిధులను నాలుగు విడతలుగా లబ్ధిదారులకు అందిస్తామని అన్నారు. ఇల్లు నిర్మాణానికి 4 వందల స్క్వేర్ ఫీట్ల స్థలం తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. జనవరి 27వ తేదీ నుంచి రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వ పథకానికి అర్హులై ఉంటే దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఎవరు కూడా ఆందోళన చెందకుండా ప్రభుత్వానికి అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ పథకాల అమలు నిరంతర ప్రక్రియని అన్నారు. అనర్హులకు ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితిలో అందించడం కుదరదన్నారు. సంబంధిత అధికారులు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కొందరు లబ్ధిదారులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ బ్యానర్‌పై బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఫోటో కాంగ్రెస్ కండువాతో ఉండటం ఎవరు గమనించలేక పోయారు. కార్యక్రమంలో తహసీల్దార్, లక్ష్మి ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, డీఎస్పీ జీవన్‌రెడ్డి, మండల వ్యవసాయధికారి రవీందర్, ఎంపీఓ లింగయ్య, ఏపీఓ విజయ, విజిలెన్స్ అధికారి ప్రేమ్ నివాస్, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు నాందేవ్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండల కేంద్రంలోని పోతెపెల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ భూమిపూజ చేశారు. ఎమ్మెల్సీని గంగపుత్రుల సంఘం సభ్యులు కలిసి పూలమాలలతో సత్కరించారు. గంగపుత్రుల భవనం మంజూరు చేయాలని కోరగా త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సముద్రాల రాజన్న, రాచకొండ కృష్ణ, శంకర్‌గౌడ్, చందు, రాజు, బాబాజీ, చంద్రమౌళి పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం

నవతెలంగాణ-కౌటాల



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగింది. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కోట ప్రసాద్ జెండా ఎగురవేసే క్రమంలో జెండాపై వరకు వెళ్లి మళ్లీ కిందకు జారింది. దానిని తిరిగి లేపేందుకు రెండుసార్లు పైకి కిందకు తాడును లాగారు. మండల ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు అందరి ముందు జాతీయ జెండాకు అవమానం జరగడంతో పలువురు అవాక్కయ్యారు. ఒక మండల స్థాయి అధికారి ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల జాతీయ జెండాకు అవమానం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అర్హులైన వారికి నాలుగు పథకాలు

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-వాంకిడి

అర్హులైన లబ్ధిదారులకు నాలుగు ప్రభుత్వ పథకాలు అందిస్తామని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఆదివారం మండలంలోని జైత్‌పూర్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను ఎమ్మెల్యే కోవ లక్ష్మీతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను మండలానికి ఒక గ్రామం ఎంపిక చేసి లాంఛనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు. జిల్లాలో జైత్‌పూర్ గ్రామాన్ని ఎంపికచేయడం జరిగిందని, 100 శాతం అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అందజేస్తామన్నారు. అర్హులైన వారి జాబితాను గ్రామసభలో చదివి వినిపించడం జరిగిందన్నారు. జాబితాలో అభ్యంతరాలు, పేర్లు లేని అర్హులైన వారి నుండి దరఖాస్తుల స్వీకరించమని తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి వర్తింపజేయడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఏఎస్పీ చిత్తరంజన్, తహసీల్దార్ రియాజ్ అలీ, అధికారులు పాల్గొన్నారు.



వాంకిడి : లబ్దిదారులకు పత్రాలను అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

చింతలమానేపల్లి : మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఆదివారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి, ఎమ్మెల్సీ దండే విఠల్, అదనపు కలెక్టర్ డేవిడ్ పాల్గొని లబ్దిదారులకు పత్రాలను అందించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి, నాయకులు డుబ్బుల నానయ్యా, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ మునవర్ షరీఫ్, ఎంపీఓ సుధాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కార్తికేశ, ఏపీఓ గోవర్ధన్ సింగ్, సీఐ ముత్యం రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను మండలంలోని గోవిందాపూర్‌లో ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు పత్రాలను అందించారు. కార్యక్రమంలో తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఓ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బాపురావు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కౌటాల : అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. ఆదివారం మండలంలోని నాగేపల్లి గ్రామంలో ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 4 సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, రైతు బరోసా పథకాల లబ్దిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ దత్తరాం, ఎంపీడీఓ ప్రసాద్, తహసీల్దార్ మస్కూర్ అలీ, మండల వ్యవసాయాధికారి ప్రేమలత, మాజీ ఎంపీపీలు విశ్వనాథ్, నానయ్య, గంగారాం పాల్గొన్నారు.

కెరమెరి : అర్హులైన లబ్దిదారులకు నాలుగు ప్రభుత్వ పథకాలు అందిస్తామని అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని కోఠారి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్దిదారులకు పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ 100 శాతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హులై ఉండి జాబితాలో పేరు రాని లబ్దిదారులు మరల దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించారు. ఇందిరమ్మ ఇల్లు 108, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో 12 మంది, రైతు భరోసాలో 306 మంది, గతంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించిన రేషన్ కార్డుల లబ్దిదారులకు 15 మందికి మంజూరు పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. అంతకు ముందు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి గ్రామపంచాయతీ ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఎస్సై గుంపుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ అంజాద్ పాషా, తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి యుగంధర్, పంచాయతీ కార్యదర్శి సతీష్ రావు, కాంగ్రెస్ నాయకులు మునీర్ హైమద్, లక్ష్మణరావు, కుసుం రావు, నానేశ్వర్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్‌రావు అన్నారు. మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమల్లో భాగంగా మండలంలోని లోడ్‌పెల్లి గ్రామం ఎంపిక కావడంతో ఆదివారం గ్రామంలో గ్రామసభ ఏర్పాటుచేసి లబ్ధిదారులకు పథకాలకు సంబంధించిన పథకాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీఓ అల్బర్ట్, ఏఓ మనీషా, ఎస్ఐ కొమురయ్య పాల్గొన్నారు.

బెజ్జూరు : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ భూమేశ్వర్ అన్నారు. ఆదివారం మండలంలోని సుష్మీర్ గ్రామంలో నాలుగు పథకాలను ప్రారంభించి అర్హులైన వారికి పత్రాలను అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గౌరీ శంకర్, ఎస్సై ప్రవీణ్, కుమార్ ఏపీఓ రాజన్న, కార్యదర్శి భాగ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్, మండల అధ్యక్షులు శంకర్ ఉన్నారు.

సిర్పూర్(టి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన పేద ప్రజలకు అధికారులు సమగ్రంగా విశ్లేషణ చేసి అందేలాగా చూడాలని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ద శుక్లా అన్నారు. ఆదివారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో పథకాలకు అర్హులైన వారికి పత్రాలను అందించారు. కార్యక్రమంలో డీఎస్పీ రామానుజం, తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ బక్కయ్య, అధికారులు పాల్గొన్నారు.

కాజగ్‌నగర్ : మండలంలోని మాలిని గ్రామపంచాయతీలో 4 పథకాల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల మంజూరు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా పాల్గొన్నారు. అనంతరం లబ్దిదారులకు పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, అగ్రికల్చర్ ఏడీ, ఏపీఓ బుచ్చన్న, పంచాయతీ కార్యదర్శి బాపురావు, ప్రసాద్, హరీష్, సలీం పాల్గొన్నారు.



చింతలమానేపల్లి



కాగజ్‌నగర్



బెజ్జూర్

2వ ఏఎన్ఎంల పోస్టులు పెంచాలి



నవతెలంగాణ-రెబ్బెన

రెండవ ఏఎన్ఎంల పోస్టులకు ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌కు అదనంగా పోస్టులు పెంచి వయసు విద్య అర్హత లేని వారికి, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 100 శాతం గ్రాస్ శాలరీ ఇచ్చి వీరికి రూ. పది లక్షల అమలు చేస్తూ జీఓ విడుదల చేయాలని ఏఐటీయూసీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని రేపు హైదరాబాదులోని తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమంలో ఏఎన్ఎంలు పాల్గొని జయప్రదంచ ఏయాలని కోరారు. ఆదివారం రెబ్బెన పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సుజిత్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 18 సంవత్సరాలుగా 2వ ఎఎన్ఎంలు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారన్నారు. బేషరతుగా రెగ్యులర్ చేయాలని గత సంవత్సరంలో నిరవధిక సమ్మె చేశామన్నారు. ఇటీవల హైకోర్టు జీఓ నెం.16ను రద్దు చేసిన తర్వాత నిబంధనల ప్రకారం పరీక్షలు లేకుండా వీరి ఉద్యోగాలు రెగ్యులర్ కావని ప్రభుత్వం తేల్చి చెప్పిందన్నారు. ఎఎన్ఎంలకు పరీక్ష నిర్వహించిందని, అయితే ఈ పరీక్షకు సంబంధించి చాలా మంది 2వ ఎఎన్ఎంలకు వయస్సు రీత్యా పరీక్ష అర్హత లేని కారణంగా వారు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని తెలిపారు. సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా జాయింట్ సెక్రటరీ ప్రమీల, సునీత, వనిత, పద్మ, తులసి పాల్గొన్నారు.

మూడు ఉద్యోగాలు సాధించిన రైతు బిడ్డ

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలోని రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన చునార్కర్ నవీన్ ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు. గ్రామానికి చెందిన గులాబ్, అమతల కుమారుడు స్థానిక అగ్ని మాపక శాఖలో ఫైర్ మెన్‌గా విధులు నిర్వహిస్తు మరో ఉద్యోగానికి ప్రయత్నం చేసి గ్రౌండ్ వాటర్ విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగంతో పాటు మున్సిపల్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగం సాధించాడు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో పదో తరగతి పూర్తి చేసి, కరీంనగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో ఇంటర్‌మీడియట్, చైతన్య భారతిలో బీటెక్, కూకట్‌పల్లి జేఎన్టీయూలో ఎంటెక్ పూర్తి చేసాడు. ఒకేసారి మూడు ఉద్యోగాలు సాధించడంతో గ్రామస్తులు ఆయనను అభినందించడంతో పాటు యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

31న మున్నూరు కాపు సంఘం ఎన్నిక



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 31న మున్నూరు కాపు సంఘం ఆసిఫాబాద్ మండల నూతన కమిటీ ఎన్నుకోనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్ట వెంకన్న తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత మండల కమిటీ కాల పరిమితి ముగిసిపోవడంతో ఈ నెల 31న ఉదయం 11 గంటలకు మున్నూరు కాపు సంగం భవనస్థలంలో నూతన మండల కమిటీనీ ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని మున్నూరు కాపు కులస్థులు హాజరు కావాలని కోరారు.

బీజేపీ మండల అధ్యక్షునికి సన్మానం

బీజేపీ ఆసిఫాబాద్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన మున్నూరు కాపు సంఘం నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ భర్త సుంకరి పెంటయ్యను సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి, మున్నూరు కాపుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గడ్డల సురేష్, అనిశెట్టి సదశివ్, మణిగొండ వెంకటేశ్, గాజుల జక్కయ్య, మిట్ట తిరుపతి, చిట్ల నారాయణ, గడ్డల శంకర్, మారిశెట్టి రమేష్, కుందారపు గోపాల్, మిట్ట పోషణ, చిలుకూరి తిరుపతి, గాజుల సత్యనారాయణ, పూదరి నారాయణ, మనెం సంతోష్, గంధం శంకర్, పులగం పోషన్న పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించి.. అభివృద్ధిని పునరుద్ఘాటించి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ జెండా ఆవిష్కరించి, అభివృద్ధి సంక్షేమ పథకాల లక్ష్యంగా ప్రసంగాన్ని కొనసాగించారు. ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించి ఎస్పీ డివి శ్రీనివాసరావుతో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమ దిశగా ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని దీనిలో భాగంగా ప్రతి ఎకరానికి 12,000 రైతు భరోసాగా అందించడానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికే రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. నెలలో 20 రోజులు ఉపాధి హామీ కూలీగా పని చేసే వారి కుటుంబ జీవన స్థితిగతులు మార్చే దిశగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తీసుకువచ్చినట్లు తెలిపారు. పేదలకు గూడు కోసం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి ప్రభుత్వ నిర్ణయించిందన్నారు. పేదలకు నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించినట్లు గ్రామ వార్డు సబల ద్వారా నూతన రేషన్ కార్డులు మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ కాఫీలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నూతన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వడం జరిగిందని, దీని ద్వారా డిసెంబర్ 2024 వరకు జిల్లాలో 98 లక్షల 26 వేల 991 మంది మహిళలు ఉచిత ప్రయణం చేశారని, మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు ప్రక్రియ జిల్లాలో కొనసాగుతుందని, దీనిలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేయనున్న ఐదు క్యాంటీన్లకు గాను, 3 క్యాంటీన్లు ప్రారంభించామని మరో 2 ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దీనిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచిందని, అన్ని పాఠశాలల్లో కామన్ డైట్ విధానాన్ని అమల్లోకి తెచ్చినట్లు వివరించారు. ధరణి పోర్టల్‌లో అన్ని మాడ్యూల్స్‌లో పెండింగ్‌లో ఉన్న 19,463 దరఖాస్తులను భూభారతి ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. వైద్య విద్యాభివృద్ధి కోసం జిల్లాలో నూతన నర్సింగ్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు యువతను డ్రగ్స్ గంజాయి వంటి వ్యసనాలకు బానిసలు కాకుండా నిరోధించడానికి గిరిజన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అటవీ శాఖ ద్వారా జిల్లాలో 53 లక్షల మొక్కలు వనమహోత్సవం కింద నాటినట్లు వివరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 1165 ప్రభుత్వ పాఠశాలలు, 976 అంగన్‌వాడీ కేంద్రాలు, 112 ప్రభుత్వ వసతి గృహాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి లబ్దిదారునికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన అందించడంతో పాటు అభివృద్ధి దిశగా జిల్లాను తీసుకువెళుతున్నట్లు దీనిలో ప్రతి ఒక్కరు పాత్రధారులు కావాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ద శుక్లా, ఏఎస్పి ప్రభాకర్ రావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, ఎస్‌డీపీఓ చిత్తరంజన్, కాగజ్‌నగర్ ఎఫ్‌డీఓ బొబాడే సుశాంత్ సుఖదేవ్, అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లాలో కవులు, రచయితలకు కొదవలేదు : కలెక్టర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ రచనలతో సమాజాన్ని చైతన్యపరిచే కవులు, రచయితలకు జిల్లాలో కొదవలేదని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఆదివారం 76వగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కలక్టరేట్ ఆవరణలో సాయంత్రం సమయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఎమ్మెల్యే కోవలక్ష్మి, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆర్డీఓ లోకేశ్వర్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరిచే కవులు, రచయితలకు జిల్లాలో కొదవలేదని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, చదువుతోపాటు సమాజ సేవలో ముందుండాలని, వివిధ వేదికలలో పాల్గొని జిల్లా అను ముందు వరసలో ఉంచాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులు, కవులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, అదనపు డీపీఎం రామకృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి మధుకర్, అధికారులు, కవులు, రచయితలు, విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు.

గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించండి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని పెద్దమాలిని గ్రామస్తులు కోరారు. సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాకు ఈ విషయమై వినతిపత్రం అందిచారు. మండలంలోని చిలపల్లి, లింపుగూడ, మేడిపల్లి, మాలిని గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. 50 సంవత్సరాల నుండి కష్టాలు పడుతున్నామని తెలిపారు. రోడ్డు అసౌకర్యంగా ఉండడంతో వర్షాకాలంలో చాలా ఇబ్బందిగా ఉంటుందని, అలాగే గర్భిణులకు మెరుగైన వైద్యం కోసం పట్టణానికి తీసుకెళ్లేందుకు కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-దహెగాం

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిఠల్ అన్నారు. ఆదివారం మండలంలోని చిట్యాల లగ్గం గ్రామాలలో సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లు పూర్తిచేయాలనేదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగిస్తుందని, ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి అన్ని రకాల వసతులు కల్పించడమే ప్రభుత్వ కర్తవ్యం అన్నారు. పది సంవత్సరాల పాలనలో ఎలాంటి పథకాలు ప్రజలకు దరిచేరకుండా ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఇకమీదట అలాంటి ఇబ్బందులుండవని తెలిపారు. అందుకే ప్రభుత్వం అన్ని రకాల పథకాలను ప్రజల వద్దకే తీసుకు వస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సేడం గణపతి, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు, నాయకులు గజ్జల సురేష్, షేక్ సోను, పుప్పాల శ్రీనివాస్, పత్రు మధుకర్ పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో ద్వితీయ స్థానంలో ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-తిర్యాణీ



మండలంలోని ఉల్లిపిట్ట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మన్నే లక్ష్మినారాయణ రాష్ట్ర స్థాయి చదరంగం క్రీడాపోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. మండలానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపును తీసుకురావడం పట్ల మండల ప్రజలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో ఈ నెల 19న జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో లక్ష్మినారాయణ ప్రథమ స్థానంలో నిలిచి ఈ నెల 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయిలో జరిగే చదరంగం పోటీలకు ఎంపికయ్యారు. కాగా గోవాలో ఫిబ్రవరిలో నిర్వహించే జాతీయ స్థాయి చదరంగం పోటీల్లో ఆయన పాల్గొననున్నారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-కెరమెరి

మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం సన్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ప్రభుత్వ నియామక ఉద్యోగాల్లో శకుంతల, ఉమా, చంద్రరేఖ నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాలు సాధించగా, మాచర్ల బాలాజీ పీఈటీ, సూర్యవంశీ ఆకాష్, సాయి కృష్ణ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి, గ్రామ పెద్దలు ఎల్లప్ప, ఖలీల్ హుస్సేనీ ఉద్యోగాలు పొందిన విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఇందులో నవోదయ పాఠశాల ఉపాధ్యాయులు నవీన్, దేవాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

వైద్య సిబ్బంది సేవలు అభినందనీయం

నవతెలంగాణ-జన్నారం



ప్రజలకు వైద్య సేవలు అందించడంలో పీహెచ్‌సీ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని నేతకాని మహార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సందర్భంగా ప్రభుత్వ ఏఎన్ఎం వైద్య సిబ్బందికి సంఘం ఆధ్వర్యంలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాల్లపల్లి రాజేశ్వర్, మండల నాయకులు వొళ్ళల నర్సాగౌడ్, జంగం సంతోష్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, జాడి వెంకటయ్య అల్లూరి వినోద్, జునుగురి మల్లయ్య పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-జన్నారం



మండలం ఇంధన్‌పల్లి అటవీ రేంజి పరిధిలోని లోతొర్రె గ్రామ అడవులు, వాగులలో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఇంధన్‌పల్లి ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ తెలిపారు. పట్టుకున్న టాక్టర్‌ను ఇంధన్‌పల్లి రేంజ్ కార్యాలయానికి తరలించామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో బేస్ క్యాంప్ సిబ్బంది అటవీ అధికారులు ఉన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

• మంచిర్యాలలో కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-మంచిర్యాల

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేల జిల్లా యంత్రాంగం పని చేస్తుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో ఆదివారం జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. మహాత్మ గాంధీ అంబేద్కర్ చిత్ర పాటలకు పూల మల వేసి నివాళ్ల అర్పించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పోలీసులు కవాత్తు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజా సంక్షేమం కోసం నూతన రేషన్ కార్డులు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అన్నారు. గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి పారదర్శకంగా అర్హుల జాబితా రూపొందించి సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుంది అన్నారు. మీ సేవ కేంద్రాలు, కుల గణన సర్వే ప్రజా పాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించి గ్రామ సభలు, వార్డు సభలో చదివి వినిపించి జాబితాలో రాని వారి నుంచి దరఖాస్తులు స్వీకరింస్తామని తెలిపారు. అర్హత గల ప్రతి ఒకరికి వర్తింపజేసేలా చూస్తామన్నారు. మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, రుణమాఫీతో పాటు జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలతో లబ్ది జరిగిన వివరాలు ప్రసంగంలో వివరించారు.



మంచిర్యాల : పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చిన విధ్యార్థులను కలెక్టర్, డీసీపీ, డీఎఫ్ఓలు అభినందించారు. అనంతరం జిల్లాలోని పలు శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ప్రశంస పాత్రలు అందజేశారు. శకటాల ప్రదర్శన అనంతరం పలు విభాగాల నుంచి ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను వీక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఏ భాస్కర్, డీఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్, అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ పాఠశాలల డీజీఎం, ఏజీఎలు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, సిబ్బంది వెంకటస్వామి, జ్యోతి పాల్గొన్నారు.

జైపూర్ : మండల కేంద్రంలో గల ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ జైపూర్ కార్యాలయంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్థానిక ఎస్ఐ శ్రీధర్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణ, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మార్క్‌గ్లాడ్సన్ జాతీయ జెండా ఎగురవేశారు.

దప్పులు పంపిణీ

పెగడపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం యువజన సంఘం నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా గ్రామానికి చెందిన పడాల వెంకటేశ్వర్‌గౌడ్ తన తండ్రి జ్ఞాపకార్థం చలో హైదరాబాద్ కార్యక్రమానికి 15 డప్పులు అందజేశారు. లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యమానికి సంఘీభావంగా డప్పులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.

లక్షెట్టిపేట : గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం తహసీల్దార్ దిలీప్‌కుమార్ జాతీయ జెండాను ఎగురువేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు, ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో పాటు సాధికారత కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సరోజ, ఎంపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మంచిర్యాలలో విద్యార్థుల సంస్కృక కార్యక్రమాలు

జన్నారం : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోతో పాటు అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీఓ శశికళ, ఎస్ఐ రాజ వర్ధన్, ఇంధన్‌పెల్లి ఎఫ్ఆర్ఓ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్, జన్నారం ఇన్‌చార్జి ఎఫ్ఆర్ఓ సుష్మారావు, ఎంఈఓ విజయ్ కుమార్, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ సంగీత ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నరసయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్, మాల మానాడు మండల అధ్యక్షుడు దాముఖ కరుణాకర్ ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

తాండూర్ : మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జెండా ఎగురవేశారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ఝాన్సీ, వ్యవసాయ అధికారి సుష్మ జెండా ఎగురవేయగా మండలంలోని నాయకులు పాల్గొన్నారు. విద్యా భారతి విద్యాసంస్థల పిల్లలు గీతాలాపన చేశారు. సీఐ కార్యాలయలలో పోలీస్ అధికారులు కవాతు నిర్వహించి గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

నస్పూర్ : మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని విశ్వశాంతి హై స్కూల్ కరస్పాండెంట్ జక్కెన రమేష్, ప్రిన్సిపాల్ జహిదా బేగం ఆధ్వర్యంలో విద్యార్థులచే 300 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీని నిర్వహించారు. మున్సిపాలిటీ ఛైర్మన్ సురిమిల్ల వేణు ప్రారంభించగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో రాజ్యాంగ స్ఫూర్తిని నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఇబ్రహీం, జక్కెన రాజేందర్, కౌన్సిలర్ పూదరి కుమార్, విద్యాసంస్థల ఉపాధ్యాయులు మల్లెత్తుల రాజేంద్రపాని, దేవన్న ఉపేందర్, సత్యనారాయణ, సతీష్, పూదరి కృష్ణ పాల్గొన్నారు.

దండేపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జెఆర్ ప్రసాద్ జెండా ఎగరవేశారు. వివిధ పార్టీలకు కుల సంఘాల ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.

కాసిపేట : మండలంలో శనివారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ భోజన్న, దేవాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ నీలా రాంచందర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

విస్‌డం పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

మండల కేంద్రంలోని విస్ డం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లడ్డూరి రమేశ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జే కనక దుర్గం, బి భాగ్యలక్ష్మి, ఆర్ సంగీత, మెహేర్, బి మంగ పాల్గొన్నారు.



నస్పూర్‌లో..



జైపూర్‌లో..



తాండూర్‌లో..



కాసిపేటలో..

సంస్థ అభివృద్ధికి కీలకం శ్రీరాంపూర్ ఏరియా



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సంస్థ అభివృద్ధిలో శ్రీరాంపూర్ ఏరియా పాత్ర కీలకమని, ఉద్యోగులందరూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడం ముఖ్యమని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎల్వి సూర్యనారాయణ అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జీఎం కార్యాలయంలో, శ్రీరాంపూర్ ఏరియా ప్రగతి స్టేడియంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, సింగరేణి ఉన్నత పాఠశాల, ప్రయివేట్ సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బొగ్గు ద్వారా దేశానికి వెలుగులు పంచుతున్నామని, కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులతో పాటు ఇతర కంపెనీలు కూడా సింగరేణిపై ఆధారపడి ఉన్నాయన్నారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి అని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా వార్షిక లక్ష్యం 72 మిలియన్ టన్నుల గాను 58.30 మిలియన్ టన్నులు ఉత్పత్తి సాధించామన్నారు. అలాగే శ్రీరాంపూర్ ఏరియాలో 66.40 లక్షల టన్నులకు గాను 42 లక్షల టన్నులు ఉత్పత్తి సాధించామన్నారు. 100 శాతం ఉత్పత్తి సాధించడంలో రెండు నెలలు కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం సత్యనారాయణ, సేవ అధ్యక్షురాలు మాలతి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్లు శ్రీనివాస్, ఏవీరెడ్డి, ఏజెంట్లు కుర్మ రాజేందర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, డీజీఎంలు అరవిందరావు, ఆనంద్ కుమార్, ఏరియా రక్షణ అధికారి శ్రీధర్‌రావు, డాక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

మెడికల్ రిప్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మంచిర్యాల



తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పర్శవేన కుమార్, కార్యదర్శిగా వావిలాల సంతోష్, ఉపాధ్యక్షులుగా ముత్యం సతీష్, చెల్లోజు రామక్రిష్ణ సహాయకార్యదర్శులుగా వేపూరి రమేష్, బండి మహేందర్, కోశాధి కారిగా బుర్ర వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి సదానంద చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లెక్కల సాగర్‌రెడ్డి, ఉద్యోగ సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ ఆర్. రాజేశం హాజరై మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, గత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మందులపై జీఎస్టీని పూర్తిగా రద్దుచేయాలని, ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిషేధించాలని కోరారు. బడ్జెట్‌లో ఆరోగ్యరంగానికి 5 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వరంగ ఫార్మా కంపెనీలను పునరుద్ధరించి సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిలకు ప్రతి నెలకి రూ.36,948 కనీస వేతనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు.

పేదల అభ్యున్నతి కోసమే సంక్షేమ పథకాలు

• మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

తెలంగాణ ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం ప్రతిష్టాత్మకంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రకాల సంక్షేమ పథకాల ప్రారంభిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు తెలిపారు. మండలంలోని కోత్తూర్ గ్రామపంచాయతీలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క పేద కుటుంబంను ఆదుకుంటామని, అర్హులు అందరికి లబ్ది చేకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి సంజీవరెడ్డి, తహసీల్దార్ దిలీప్, ఎంపీడీఓ కె. సరోజ, ట్రైకర్ చైర్మన్ కొట్నాక్ తిరుపతి, లక్సెట్టిపేట మండల అధ్యక్షుడు పింగళి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ ఆరీఫ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండా బుచ్చన్న, మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, పూర్ణచెందర్ రావు, చెల్ల నాగభూషణం పాల్గొన్నారు.

హాజీపూర్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా ఆదివారం హాజీపూర్ మండలంలోని ర్యాలీ గ్రామంలో పథకాలను కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ప్రారంభించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు జారీ పథకాలను అర్హులకు అందించి పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మ, డీఆర్డీఓ కిషన్, తహసీల్దార్ శ్రీనివాసరావు దేశ్పాండే పాల్గొన్నారు.

దండేపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూస్తామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని ధర్మారావు పేట గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ పథకాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాల రూపొందించినట్లు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన గణత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. అర్హులందరికీ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

తాండూర్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ తెలిపారు. ఆదివారం మండలంలో గోపాల్‌నగర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, అర్హతగల పేదవారికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కటకం అంజయ్య, తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీఓ అనిల్ కుమార్, ఏఓ సుష్మ స్థానిక నాయకులు సూరం రవీందర్‌రెడ్డి, ఎస్ మహేందర్‌రావు, ఎండీ ఈసా, సిరంగి శంకర్ పాల్గొన్నారు. అదేవిదంగా బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతు వేదికలో ఆదివారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించి లబ్దిదారులకు అర్హత పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ తొంగల మల్లేష్, రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ పాల్గొన్నారు.

జన్నారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి డీఈఓ యాదయ్య, తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డి, ఎంపీడీఓ శశికళ, తెలిపారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలలో కొత్తపేట గ్రామాన్ని ఎంపిక చేసి ఈ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. కొత్తపేట గ్రామంలో మొత్తం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 36 మందికి, 67 మందికి కొత్త రేషన్ కార్డులు 304 మందికి, రైతు భరోసా 129 మందికి అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న లబ్ధిదారులకు త్వరలో ప్రొసిడింగ్ కాపీలను అందిస్తామని తెలిపారు.

జైపూర్ : ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలు అర్హులైన వారందరికి అందుతాయని మండల ప్రత్యేక అధికారి జడ్పీసీఈఓ గణపతి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల పరిధి గంగిపల్లిలో లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపురావుతో కలిసి గంగిపల్లిలో లబ్దిదారులకు అర్హత పత్రాలు అందజేశారు, గ్రామానికి చెందిన 65 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 127 కుటుంబాల వారికి కొత్తగా రేషన్‌కార్డులు, 412 మంది రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వార 35 కుటుంబాల వారికి ధృవ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మార్క్‌గ్లాడ్సన్, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



లక్షెట్టిపేటలో అర్హత పత్రాన్ని లబ్దిదారుకు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు



హాజీపూర్‌లో..



తాండూర్‌లో..



జైపూర్‌లో..



దండేపల్లిలో..

నష్టపరిహారం అందజేత

నవతెలంగాణ-సిర్పూర్(టి)



మండలంలోని ఇటిక్యాల పహాడ్ గ్రామానికి చెందిన లెండుగురె శంకర్ ఆవు రిజర్వ్ ఫారెస్టులో మేతకు వెళ్ళగా పెద్దపులి దాడి చేయడంతో మరణించింది. అటవీశాఖ అధికారులు విచారణ జరిపి నష్ట పరిహారానికి దరఖాస్తు చేశారు. దీంతో మంజూరైన రూ. 25 వేలను ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్ సూచన మేరకు సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు, పశుయజమానికి అందించారు. పశువు చనిపోయిన కొద్దిరోజుల్లోనే నష్టపరిహారం అందజేసిన అటవీశాఖకు పశుయజమాని ధన్యవాదాలు తెలియజేశారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. గోండ్వానా ఫౌండేషన్ ఎస్ఎఫ్ఐ జామియాత్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. దీనివల్ల ఇతరులకు ఉపయోగపడడమే కాకుండా ఆరోగ్యం కూడా మెరుగుపడే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు అయూబ్ పాల్గొన్నారు.

సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర గొప్పది



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమాజంలో మార్పులు తీసుకురావడానికి జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని, ప్రభుత్వ పథకాల అమలులో జర్నలిస్టులు వారధిగా నిలవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ జిల్లా పౌర సంబంధాల అధికారి వై.సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసినందుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన భూమిక పోషించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆత్మీయ సమ్మేళనం భాగంగా జర్నలిస్టులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జూర్



మండలంలోని మర్తి గ్రామంలో ఆదివారం కోనేరు యువసేన ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీఓ గౌరీ శంకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం శుభ పరిణామమన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలు ఆడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బషరత్ ఖాన్, వహదలి, తులసిరామ్, వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



దహెగాం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సజీవన్ అన్నారు. ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను మారుమూల గిరిజన గ్రామం దిగడలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ ఆర్డర్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ రాజేందర్, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికులకు సన్మానం

నవతెలంగాణ-సిర్పూర్(టి)



గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సిర్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను బీజేపీ కార్యకర్త అశోక్ ఆర్య శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులు పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే వారిలో ప్రథములని వారికి ప్రజలందరూ వారి వ్యక్తిత్వాన్ని, సేవలు మరువకుండా గౌరవించాలని కోరారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ మండల అధ్యక్షుడు కుకుడ రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని, అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చపిడె సత్యనారాయణ, పాగిడి అనంతరావు, దూగుంట రాజన్న, డాక్టర్ లహస్‌రాజ్, సంతోష్, నాగేష్, లక్ష్మణ్, భాస్కర్, వెంకటేష్, శోభన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

- జిల్లాలో ఘనంగా 76వ గణతంత్ర సంబరాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆర్డీఓ లోకేశ్వరరావు, కలెక్టరేట్ ఏఓ మధుకర్, డీపీఆర్ఓ సంపత్, అధికారులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి ఎంవీ.రమేష్ జెండా ఆవిష్కరించగా, సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ అడ్వకేట్ లు పాల్గొన్నారు. డీపీఓలో నిర్వహించిన వేడుకల్లో ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరించి పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఉత్తములకు అవార్డుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్ రావు, ఎస్డిపిఓ చిత్తరంజన్. డీఎస్పీ కరుణాకర్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోఎమ్మెల్యే కోవ లక్ష్మి జెండా ఆవిష్కరించగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులు సరస్వతి, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే జెండా ఆవిష్కరించగా జడ్పీ సూపరింటెండెంట్ తోటజీ, ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, ఆర్డీఓ లోకేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఆవిర్భావం తర్వాత నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపల్ భవన ఆవరణలో కమిషనర్ భుజంగరావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శంకర్, వంశీ పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీకానంద్, కార్తీక్, నాయకులు తిరుపతి, సాబీర్, నిఖిల్, శేఖర్, సుజిత్ పాల్గొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి జెండా ఆవిష్కరించారు. విశ్రాంత సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు కరుణాగౌడ్, చైతన్య కళాశాలలో మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు, డీటీఓలో జిల్లా రవాణ శాఖ అధికారి రామచందర్, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ లోకేశ్వర్ రావు, ఎంపీడీఓ కార్యాలయంలో శ్రీనివాస్, అటవీ రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ గోవింద్ సింగ్ సర్దార్, యాదవ సంఘ భవనం వద్ద మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్, బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్ జాతీయ జెండాలు ఆవిష్కరించారు. సందీప్ నగర్‌లో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు జయరాజ్ జెండా ఎగురవేశాడు.

కౌటాల : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మస్కూర్ అలీ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కోట ప్రసాద్, రైతు వేదికలో వ్యవసాయ అధికారిణి పెన్డోర్ ప్రేమలత, సబ్ స్టేషన్‌లో ఏఈ వాంఖడె ప్రేమ్ కుమార్, పోలీ స్టేషన్‌లో ఎస్సై మధుకర్, సీఐ రమేష్, టీజీబీలో మేనేజర్ రమేష్, ఎమ్మార్సీలో ఎంఈఓ హనుమంతు, పీఏసీఎస్‌లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొమరం మాంతయ్య, ఐకెపిలో ఏపీఎం ముక్తేశ్వర్, పశువైద్యశాలలో వైద్యాధికారి శ్రీకాంత్, పీహెచ్‌సీలో వైద్యాధికారి సుంకన్న, జీపీలో కార్యదర్శి సాయి కృప, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా ఎగరవేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విశ్వనాథ్ గంగారాం, మాజీ సర్పంచ్ మౌనిష్, నాయకులు నహీం హైమద్, సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు అల్లాడి రాములు పాల్గొన్నారు.

తిర్యాణి : మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సూర్యప్రకాష్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీకాంత్, పీఏసీఎస్ కార్యాలయంలో ఫ్యాక్స్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు చిత్తారిసాగర్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ మర్సకోల శ్రీదేవి, బీజేపీ కార్యాలయంలో అధ్యక్షులు సారా రమేష్ గౌడ్, సీపీఎం పార్టీ జెండాను అధ్యక్షులు రంగు లచ్చ గౌడ్, ఎంఆర్ పీఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు మల్యాల అశోక్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు ఆదివారం రొంపల్లి గ్రామంలో ప్రారంభిస్తామనీ తెలిపారు.

కెరమెరి : 76వ గణతంత్ర వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయ, గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ అంజత్ పాషా, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గుంపుల విజయ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ యుగేందర్, ప్రభుత్వాస్పత్రిలో వైద్యాధికారిని ప్రవళిక, సహకార బ్యాంకులో సీఈఓ విజయ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చంద్రశేఖర్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం జగదీశ్వర్, వెటర్నరీ ఆస్పత్రిలో పశు వైద్యాధికారి సురేష్, వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ కలాం, కుసుంరావు, సెడ్మకి తుకారం, జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎంపీపీ పేందూర్ మోతిరాం, మాజీ జడ్పీటీసీ సెడ్మకి ధ్రుపతబాయి, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు సుజాయిత్ ఖాన్మాజీ, రాథోడ్ బయన బాయి, ఉత్తం నాయక్, పంచాయతీ కార్యదర్శి గణేష్, మాజీ ఎంపిటిసి ఇఫ్తెకార్ అహ్మద్, గోగర్ల రాజయ్య, మాజీ ఉప సర్పంచులు నిసార్ అహ్మద్, ఇనూస్, నాయకులు పెందూర్ ఆనంద్ రావు, మునీర్ అహ్మద్, కుద్దుస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దహెగాం : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాజేందర్, ప్రెస్ క్లబ్‌లో మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామారావు, బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాపర్తి ధనుంజయ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాస్ తదితర కార్యాలయాల్లో ఆయన శాఖల అధికారులు ఆయా పార్టీల నాయకులు జెండాలను ఆవిష్కరించారు.

చింతలమానేపల్లి : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాయాలతో పాటు పాఠశాలలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మునవార్ షరీఫ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ సుధాకర్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై మను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ జయరాజ్ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి వందనం స్వీకరించారు. పాఠశాలలలో పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.

వాంకిడి : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రశాంత్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ పోశెట్టి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి గోపీకాంత్, తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మేనేజర్ కృష్ణ అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, సింగిల్‌విండో చైర్మన్ జాబిరె పెంటు, మాజీ ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.


ఆసిఫాబాద్‌లో..

పెంచికల్‌పేట్ : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అల్బర్ట్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్ఓ కవిత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కొమురయ్య, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ అనిల్‌కుమార్, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం కోనయ్య, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ అర్షియా, పశు వైద్యశాలలో డాక్టర్ రాకేష్, ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జెండాలను ఎగరవేశారు.

బెజ్జూర్ : మండలంలో 76వ గణతంత్ర వేడుకలను ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గౌరీ శంకర్, ఉన్నత పాఠశాలలో ఎంఈఓ సునీత గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి తుకారం, కాంగ్రెస్ కార్యాలయంలో అర్షద్ హుస్సేన్, శ్రీ వర్ధన్, భూష శంకర్, ఆదివాసీ భవనంలో సకారం బీఆర్ఎస్ కార్యాలయంలో రాంప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణ పలువురిని అలరించింది. వివిధ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

రెబ్బెన : బెల్లంపల్లి ఏరియా గోలేటి టౌన్‌షిప్‌లోని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేల్ మహేందర్ భవన్ వద్ద సీపీఐ పట్టణ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బీ.జగ్గయ్య, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, కే కిరణ్ బాబు, దేవరకొండ దివాకర్, యూనియన్ నాయకులు సత్యనారాయణ, పుట్ట అంజయ్య, రామ్ కిషన్, సల్లూరి అశోక్, సాగర్ గౌడ్ పాల్గొన్నారు

సిర్పూర్(టి) : 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలో జెండాను ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణ, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ గిరీష్ జెండాను ఎగరవేశారు.

కాగజ్‌నగర్ : పట్టణంలో ఆదివారం 76వ రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు, ప్రయివేట్ సంస్థలు, విద్యా సంస్థల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విట్టల్ మున్నూరు కాపు సంఘం, ఫాతిమా కాన్వెంట్‌లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రమేష్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రామానుజన్, సిఐ కార్యాలయంలో సిఐ రాజేంద్రప్రసాద్, నవోదయ విద్యాలయంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పార్వతి, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, అదేవిధంగా కిమ్స్ ఆస్పత్రి, ఐఎంఏ కార్యాలయం, ఎల్లాగౌడ్ తోట, నౌగాం బస్తీలలో డాక్టర్ శ్రీనివాస్, ఎమ్మెల్యే నివాసంలో మాజీ కౌన్సిలర్ మో, రాజీవ్ చౌరస్తాలో బీజేపీ పట్టణ అధ్యక్షులు శివకుమార్, నౌగాం బస్తీలోని పాల్వాయి పురుషోత్తం రావు విగ్రహం వద్ద మాజీ కౌన్సిలర్ సిందం శ్రీనివాస్, ప్రజా కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వరరావు, ఎన్టీఆర్ చౌరస్తాలో టీడీపీ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు జి ఆనంద్, తెలంగాణ తల్లి చౌరస్తాలో మాజీ కౌన్సిలర్ దెబ్బటి శ్రీనివాస్, నాయీ బ్రాహ్మణ సంఘం, యాదవ సంఘం వద్ద మాజీ ఇంచార్జ్ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

రెబ్బెన : బెల్లంపల్లి ఏరియాలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీఎం కార్యాలయ ప్రాంగణంలో జీఎం పతాక ఆవిష్కరించారు. అనంతరం శ్రీ భీమన్న మైదాన ప్రాంగణంలో సింగరేణి ఎస్ అండ్ పిసి, ప్రయివేట్ సెక్యూరిటీ, వివిధ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన పరేడ్‌లో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భారత రాజ్యాంగ ఔన్నత్యం గురించి తెలియజేయడంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధి, బెల్లంపల్లి ఏరియా ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు సింగరేణి కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఎస్ఓ టు జీఎం రాజమల్లు, పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.


కెరమెరిలో..


కాగజ్‌నగర్‌లో..

ఉత్తమ అవార్డు గ్రహీతలు వీరే..



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించినందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు హైదరాబాద్‌లో ప్రశంస పత్రాన్ని అందజేయగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వరరావుకు ఎన్నికల కమిషన్ ద్వారా పంపించిన ప్రశంసా పత్రాలను కలెక్టర్ ప్రధానం చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ విభాగాల నుండి 153 మందిని ఉత్తములుగా ఎంపిక చేసి అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో జిల్లా అధికారుల విభాగంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి అవార్డు సొంతం చేసుకున్నారు. రెవెన్యూ విభాగంలో సాయన్న(డీఏఓ), రాములునాయక్, జితేందర్ (నాయబ్ తహసీల్దార్లు), మృత్యుంజయ (సీనియర్ అసిస్టెంట్), గౌరంగ్ మండల్ (జూనియర్ అసిస్టెంట్), సుమతి (టైపిస్ట్), శ్రీనివాస్ (రికార్డ్ అసిస్టెంట్), షేక్ జమీర్, బాపు (ఆఫీస్ సబార్డినేట్లు), రేగుంట మల్లయ్య (డ్రైవర్), పోలీస్ విభాగంలో ప్రభాకర్ రావు (ఏఎస్పీ), రామానుజన్, కరుణాకర్ (డీఎస్పీ), స్వామి, రమేష్, రాణాప్రతాప్ (సీఐలు), అంజన్న (ఆర్ఐ), వెంకటేష్, మహేందర్, ప్రవీణ్ కుమార్, గంగన్న (ఎస్ఐలు), జగన్మోహన్ (పీపీ), ఓదేలు (ఆర్ఎస్ఐ), విశ్వేశ్వర్, గోవిందరావు, మధుకర్, పాండురంగ, సునీత (హెడ్ కానిస్టేబుల్స్), సంతోష్, రాకేష్ (సీనియర్ అసిస్టెంట్లు), నివాస్, రాజేష్, కిరణ్ (ఏఆర్ పిసిలు), కిరణ్ కుమార్, విజయ్ కుమార్, మారుతి, సుధాకర్, సంఘవి (పిసీలు) ఇంటెలిజెన్స్ విభాగంలో కుమారస్వామి (జోనల్ ఇన్స్‌పెక్టర్), సంతోష్, తిరుమన్, సతీష్ (పిసీలు), వైద్య ఆరోగ్యశాఖలో మెహరీన్ (మెడికల్ అధికారి), కీర్తి (ఎంఎల్‌హెచ్‌పి), మహాలక్ష్మి (సిహెచ్‌ఓ), కాంతా లీల (ఎంపిహెచ్ఎస్), సాయి లత (స్టాఫ్ నర్స్), గంగాదేవి (ఎంపీహెచ్ఏ), లక్ష్మీ, సులోచన (ఆశ వర్కర్లు), ఈఎస్ఐ ఆస్పత్రి కాకజ్‌నగర్‌లో అర్చన (స్టాఫ్ నర్స్), యూసుఫ్ (ఎంఎన్ఓ), వైద్య విధాన పరిషత్ లో చెన్నకేశవులు (సూపరింటెండెంట్), డీఆర్‌డీఓ విభాగంలో రమేష్ (సిసి, డిఆర్డిఓ), వెంకటరమణ (ఏపీఎం), కనక లింగు (సిసి), ఇందిరా (ఎంఎస్ సిసి), గీత, విజయ్ సింగ్ (కంప్యూటర్ ఆపరేటర్లు), రోజా (విఓఏ), రజిత (ఇంజనీరింగ్ కన్సల్టెంట్), హనుమంతరావు (టెక్నికల్ అసిస్టెంట్), రవి, మాణిక్యరావు (ఫీల్డ్ అసిస్టెంట్లు), మహిళా శిశు సంక్షేమ శాఖలో రమేష్ (సఖి), రాణి (మహిళా సాధికారిక), ప్రవీణ్ కుమార్ (ఐసీడీఎస్), పుష్పలత (సూపరింటెండెంట్), రవికుమార్ (వికలాంగ విభాగం), రేబేక (సిడిపిఓ), సోంబాలి, రమాదేవి (సూపర్‌వైజర్లు), మంజుల, విజయలక్ష్మి, వనిత, మంగళ (అంగన్‌వాడీ టీచర్స్) అగ్నిమాపక శాఖలో సతీష్ రెడ్డి, మహేష్ కుమార్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ విభాగంలో నవీన్, రాజ్ కుమార్, దిలీప్, పే అండ్ అకౌంట్స్ విభాగంలో వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆడిట్ విభాగంలో శంకరయ్య, సివిల్ సప్లయ్ విభాగంలో జేమ్స్ కుమార్, పౌర సంబంధాల శాఖ విభాగంలో పాషా ఖాన్, గొడిసెల బాపు, సర్వే విభాగంలో జయరాజ్, మత్స్యశాఖ విభాగంలో శ్రీనివాస్, వెటర్నరీ విభాగంలో శ్రావణ్, ప్రణాళిక విభాగంలో విజయ్ కుమార్, కళ్యాణ్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖలో దేవాజి, పుష్పలత, సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్‌లో శ్రీకాంత్, బీసీ సంక్షేమ శాఖలో కృష్ణ ప్రసాద్, సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖలో శంకర్ రామకృష్ణ, రామ్‌కుమార్, మైనార్టీ సంక్షేమ శాఖలో ఫిర్దోస్, హైదర్ ఖాన్, మున్సిపాలిటీ విభాగంలో ఆసిఫాబాద్‌లో రాధా, సుమ, కాగజ్‌నగర్ యశ్వంత్ కుమార్, జయ రత్నకుమార్, అటవీ శాఖలో మోహన్ రావు, వెంకటకృష్ణ, వ్యవసాయ విభాగంలో మానస, శివకుమార్, రవికుమార్, రాము, హార్టికల్చర్ ప్రేమ్ కుమార్, మిషన్ భగీరథ ఇర్ఫాన్ అహ్మద్, ఉదయ్, వీర్ సింగ్, రోడ్లు భవనాలు లక్ష్మీనారాయణ, అజయ్ కుమార్, రవాణా శాఖలో శంకర్, రజిత, ఇరిగేషన్ దామోదర్, యూసఫ్ అలీ, విద్యాశాఖలో వరప్రసాద్, సుమన్, ఇంటర్మీడియట్ విద్యలో రాందాస్, డిగ్రీ విభాగంలో లక్ష్మీనరసింహ, జనార్ధన్, సాంఘిక సంక్షేమ విద్యలో రహీం, శంకర్, జిల్లా ప్రజా పరిషత్ విభాగంలో ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, వాసుదేవ్, భూపతిరెడ్డి, ఫయాజ్ అలీ, ఎంప్లాయిమెంట్ విభాగంలో భాను, టీఎస్ ఎస్పీడీసీఎల్ లో రవీందర్, అరుణ్ కుమార్, అబ్దుల్ ఆసిఫ్, రమేష్, బ్యాంకు విభాగంలో శ్రీపాద్, నందన్ జోగ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో రవీందర్, స్వామి, హౌసింగ్ విభాగంలో హరికృష్ణ, పంచాయతీరాజ్ విభాగంలో అజీజుద్దీన్, అంజన్న, రమేష్, రాజేశ్వర్, శంకర్, గౌస్ ఉద్దీన్ శాంతయ్య, సాయిబాబా ఉన్నారు.

పురుగులమందు తాగి ఒకరి ఆత్మహత్య

నవతెలంగాణ-బెజ్జూరు

మండలంలోని కుంటలమానేపల్లి గ్రామానికి చెందిన బొర్కుట్ ఎమ్మాజీ (49) పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్ఐ మోహన్ నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొంతకాలంగా తాగుడికి బానిసై ఇంట్లో తరచూ గొడవలు పెట్టుకునే వాడని ఈ క్రమంలో శనివారం ఇంట్లో ఉన్న పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కాగజ్‌నగర్ పట్టణానికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు పేర్కొన్నారు. మృతుని భార్య రుకుంబాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శా

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని ఎలుకపెల్లి గ్రామంలో శనివారం రోడ్డు ప్రమాదానికి గురైన రామగిరి సాయిని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆయన ఇంటికెళ్లి పరామర్శించారు. ఎలుకపెల్లి గ్రామానికి చెందిన మాగామ బాపు మృతిచెందడంతో వారి కుమారులను, లోడ్‌పెల్లి గ్రామానికి చెందిన లావుడె శివరాం తల్లి మృతి చెందగా కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు నాయకులు తిరుపతి, బండయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-సారంగాపూర్



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీజేపీ నాయకులు కాల్వ నరేష్ అన్నారు. ఆదివారం మలక్‌చించొలి ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడ వస్తువులు షటిల్ బ్యాట్స్, వాలీబాల్, క్రికెట్ బ్యాట్స్‌ను అందజేసి మాట్లాడారు. క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు స్నేహసంబంధాలు మెరుగు పడతాయని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు దశరత్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్యేశంతో పాఠశాలకు క్రీడవస్తులువు అందించిన కాల్వ నరేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గంగాధర్, నాయకులు శేఖర్, నవీన్, కైసర్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయెందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊరూరా మువ్వన్నెల జెండా

నవతెలంగాణ-సారంగాపూర్



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మీకాంతారావు, పీహెచ్‌సీలో డా.వేదవ్యాస్, పీఏసీఎస్‌లో చైర్మెన్‌లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ మధుసూధన్, మండల సమాఖ్యలో ఏపీఎం మాధురి, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ప్రోటోకాల్ రగడ



నవతెలంగాణ-బోథ్

మండలంలోని కుచలాపూర్ గ్రామంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రజాపాలనలో మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో అర్హులైనటువంటి లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకానికి ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. తమ ఎమ్మెల్యే వచ్చేంత వరకు కార్యక్రమాన్ని ప్రారంభించవద్దన్నారు. అందరూ ఓపికగా ఉండాలని ఎవరు ఎవరిని దూశించొద్దని అధికారులు కోరారు. ప్రోటోకాల్ పాటించడం లేదని బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరుగగా పోలీసు జోక్యం చేసుకొని, వారిని సముదాయించారు. పోలీసులు ఇరు వర్గాలకు నచ్చజెప్పి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తాం

మండలములోని కుచలాపూర్ గ్రామంలోని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కషి చేస్తామని ఎమ్మెల్యే అనీల్ జాదవ్ అన్నారు.కుచలపూర్ గ్రామాన్ని ఎన్నుకొని గ్రామంలోని రేషన్ కార్డులు 119, ఆత్మీయ భరోసా 61, రైతు భరోసా 496, ఇందిరమ్మ ఇళ 324,మంజూరు అయ్యాయని తెలిపారు.దీంతో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పాత్రలను పంపిణీ చేశారు .అలాగే అర్హులైన వారు ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.వెంటనే వారికి కూడా పథకాలు అదేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వాజిద్ అలి ,తహసిల్దార్ సుభాష్ చంద్ర,ఎంపీడీవో ఎల్ రమేష్, ఎంపీవో అతుల్ కుమార్,పంచాయతీ కార్యదర్శి జాదవ్. అశోక్,కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి ఆడే గజేందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,పాల్గొన్నారు.

ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం



నవతెలంగాణ-తాంసి

76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాలతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయతీల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఆయా మండలాల్లోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలు కరీం, రాధికా. జెండా ఎగురవేయగా, తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్లు నలందరి ప్రియ, లక్ష్మి, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఎంపీడీఓలు గోపాలకృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురువేశారు.

హైదరాబాద్ ప్రదర్శనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలో జందాపూర్ గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జీ తరుడి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జాతి అధినేత మందకృష్ణ తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో వేల గొంతులు, లక్ష డప్పుల భారీ సాంస్కృతి ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకి భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇండ్ల ఎల్లన్న, ఆరెపల్లి గణేష్, బాలే సంటేన్న, రేంజర్ల గంగన్న, కడదారపు దేవన్న పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం

నవతెలంగాణ-నేరడిగొండ



మండలంలోని వడూరు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. వివరాల్లోకి వెళితే. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అయితే వడూరు గ్రామంలో మాత్రం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు, ఎంఈఓ జాతీయ జెండాను తలకిందులుగా ఎక్కించి జెండాను అవమానపరిచారని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సంఘటన చూసిన పలువురు మండల స్థాయి అధికారి అయి ఉండి జాతీయ జెండాకు అవమానపరచడం పలువురుని ఆశ్చర్యపరిచింది. ఉన్నత అధికారుల దష్టికి తీసుకెళ్లి ఇలాంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జైనథ్

ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం మండలంలోని పిప్పర్‌వాడ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను జిల్లా కలెక్టర్ రాజర్షిషా లాంఛనంగా ప్రారంభించి, ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని, వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అల్లూరి అశోక్ రెడ్డి, దేవాదాయ చైర్మెన్ రుకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ నోముల సంతోష్ రెడ్డి, డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఎంపీడీఓ రవీంద్రనాథ్, తహసీల్దార్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.


సిరికొండ : రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలైన రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులను ప్రతి ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌పీఓ, మండల ప్రత్యేకాధికారి ఫణిందర్ అన్నారు. ఆదివారం మండలంలోని రిమ్మ గ్రామంలో నాలుగు పథకాలకు సంబంధించిన పత్రాలను అధికారులు లబ్దిదారులకు అందజేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ తుకారాం, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ సంతోష్, ఏఓ శ్రద్ధరాణి, ఏపీఎం సంతోష్, ఏపీఓ భీంరావ్, మాజీ ఎంపీపీ అమృత్‌రావ్, మాజీ సర్పంచ్ పెందూర్ అనిల్ కుమార్, గ్రామపటేల్ శంకర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇమామ్, నాయకులు రఘురాం, లక్ష్మణ్, మాధవ్ పటేల్, రషీద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

లోకేశ్వరం : మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆర్కా మోతీరాం, పోలీసు స్టేషన్‌లో ఎస్సై జి.అశోక్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకట రమేష్, జాతీయ జెండాను ఎగురవేశారు.

ఆదిలాబాద్‌రూరల్ : మావల మండల కేంద్రంలోని మాదిగ సంక్షేమ సంఘ స్థలం దగ్గర 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సంఘం అధ్యక్షులు చందాల రాజన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నాగన్న, సంఘం నాయకులు నలగంటి నవీన్, ఈర్ల దయాకర్, కోరటి ప్రభాకర్, బండారి అశోక్, బిక్కీ గంగాధర్, రోడ్డ సాగర్, దర్శనల అశోక్, నవీన్, రాజ్ కుమార్, నక్క రాందాస్, గంగన్న, గారే రాము, బట్టు ఉశన్న, వినోద్, సాగర్, ప్రశాంత్, సుధాకర్, జితేందేర్, మల్లేష్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తి మరువలేనిది





నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తి మరువలేనిదని, దానిని భావితరాలకు అందించాలని ఎస్పీ డా.జి.జానకి షర్మిల అన్నారు. ఆదివారం జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ క్యాంపు కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఉపేందర్‌రెడ్డి, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని వార్డు నెం.33 భాగ్యనగర్ వద్ద కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్దే సునీల్, ముడారపు గంగాధర్, అడప శ్రీకాంత్, డీఎస్ రాజేశ్వర్, కునా లింగన్న, కందుల శేఖర్, నారాయణ, మామిడి గంగారాం, సురేష్, రాజన్న, స్వామి, సాయన్న, మానూరి సాయి, శివ, రాజు పాల్గొన్నారు.

సిరికొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలైన పోచంపల్లి, వాయిపేట్, ఫకీర్ నాయక్ తండ, పొన్న, సోంపల్లి, రాంపూర్(బి) తదితర గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తుకారాం జెండా ఆవిష్కరణ చేశారు.

అభివృద్ధి పథకాలు చూపేలా స్టాల్స్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్, చక్రాలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, మహిళ శిశుసంక్షేమ శాఖ, పాఠశాల విద్యాశాఖ, అటవీ శాఖ, ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ, జిల్లా పశువైద్య శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, పాడి పరిశ్రమ శాఖ, సివిల్ సప్లయి విభాగ శాఖ, వ్యవసాయ శాఖ స్టాల్స్ ఆయా శాఖల అభివృద్ధి పనులను తెలియజేసేలా ఏర్పాటు చేశారు. కలెక్టర్ వెంకటేష్ ధోత్రే వాటిని పరిశీలించి ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు ఆయా స్టాల్స్ ప్రాధాన్యత శాఖల అభివృద్ధి పనులను వారికి వివరించారు. స్టాల్స్ ఏర్పాటు చేసిన శాఖల అధికారులకు కలెక్టర్ ప్రశంస పత్రాలను అందజేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

పరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని కొన్ని పాఠశాలలకు మాత్రమే సాంస్కృతిక కార్యక్రమాలకు అవకాశం ఇవ్వగా వారు అందర్నీ అలరించారు. బెజ్జూర్ మండలం సలుగుపెల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు యోగ రూపంలో నృత్యం చేయగా, స్థానిక జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు, క్రీడా పాఠశాల విద్యార్థులు నృత్యాలతో అలోరించారు.

సేవలతో కూడిన శకటాలు

వివిధ రకాల విభాగాలు తమ సేవలతో కూడిన శకటాలను చూపించాయి. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 108, 102 తోపాటు, ఆలన, పశు సంవర్ధక శాఖ, ఆర్టీసీ, అగ్నిమాపక శాఖ తమ శకటాలను అలంకరించాయి.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని గట్టేపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని, జాబితాల్లో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, తమ స్థితిగతులను మెరుగుపరచుకోవాలన్నారు. జాబితాలో పేర్లు లేని వారు అధైర్యపడకుండా సంక్షేమ పథకాలు ఒక నిరంతర ప్రక్రియన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ కుష్బు గుప్తా, డీఆర్డిఓ రాథోడ్ రవీందర్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ ముఖడే ఉత్తం, తహసీల్ధార్ ప్రవీణ్, ఎంపీడీఓ భాస్కర్, జీపీ ప్రత్యేకాధికారి జీవన్, మండల వ్యవసాయ అధికారి రాథోడ్ గణేష్ ఏపీఓ జాదవ్ శ్రీనివాస్, టీఏ విఠల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-ముధోల్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకటపూర్ గ్రామంలో ఆదివారం అధికారులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభోత్సవం చేశారు. గ్రామపంచాయతీలో గ్రామసభను ఏర్పాటు చేసి మొదట ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినిపించారు. అనంతరం గ్రామంలోని అర్హులైన జాబితా ప్రకారం మంజూరు పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలన్న ఉద్యేశంతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, అర్హులైన వారిని ఎంపిక చేశామని తెలిపారు. వెంకటపూర్ గ్రామంలో 68 ఇందిరమ్మ ఇండ్లు, 29 రేషన్ కార్డులు, ఎనిమిది ఆత్మీయ భరోసా మంజూరు పత్రాలు అలాగే 186 రైతు భరోసా మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ శివకుమార్ తహసీల్దార్ శ్రీకాంత్, పంచాయతీ ప్రత్యేకాధికారి రవీందర్, ఏఓ రచన, ఏఈఓ రాణి, ఆర్ఐ నారాయణపటేల్, పంచాయతీ కార్యదర్శి రమ్య, ఏపీఓ శిరీషరెడ్డి, ఏపీఎం గురుచరణ్, ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై సంజీవ్‌తో పాటు ఆయ శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా శ్రీకాంత్

నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ మున్సిపాలిటీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న తోట శ్రీకాంత్ ఉత్తమ కంప్యూటర్‌గా ఎన్నికయ్యారు. 76వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

ఉత్తమ వైద్యుడిగా డాక్టర్ సర్ఫరాజ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

అంకోలి వైద్యుడు సర్ఫరాజ్ ఆదివారం ఉత్తమ వైద్యుడిగా అవార్డు అందుకున్నారు. ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలో బెస్ట్ డాక్టర్‌గా ఎంపిక కాగా, 76 వ గణతంత్ర వేడుకల్లో భాగంగా ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

అర్హులకు సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-తలమడుగు

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోయే పథకాల్లో మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం మంజూరైన పథకాల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి మాట్లాడారు. గిరిజన గ్రామమైన లక్ష్మీపూర్‌లో రైతు భరోసా 761, ఆత్మీయ భరోసా 52, ఇందిరమ్మ ఇండ్లు 203, కొత్త రేషన్ కార్డులు 40 మంది లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వివిధ శాఖల్లో వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదేనని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గజానంద్, మాజీ జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కన్వీనర్ రాజేశ్వర్, ఎంపీడీఓ శేఖర్, తహసీల్దార్ రాజ్ మోహన్, ఏఓ ప్రమోద్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రతాప్, దేవిదాస్, గంగారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, గాజుల సాంబశివు, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

మండలంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల విద్యార్థులచే గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. వారిలో తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీఓ శేఖర్, పశువైద్యాధికారి లావణ్య, ఏఓ ప్రమోద్‌రెడ్డి, గ్రామపంచాయతీ భవనంలో ప్రత్యేకాధికారి శేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరీష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అంజమ్మ అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘ నాయకుడు భూత దేవన్న, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ శ్రీకాంత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, అంగన్‌వాడీ కేంద్రాలలో మంజుల, రమణ, పద్మ జాతీయ జెండాలను ఎగురవేశారు.

